(1)

# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్.

సర్క్యులర్ నెం.9/2024 తేది. 21-08-2024

**శ్రీకృష్ణ జన్మాష్టమి & వినాయక చవితి పండుగల శుభాకాంక్షలతో**

**డియర్ కామ్రేడ్స్,**

1) తేది. 15-07-2024 నుండి **శ్రీ రవి ఎ. రాబర్ట్ జరార్డ్ గారు బి.ఎస్.ఎన్.ఎల్.కు నూతన సి.ఎం.డి.గా నియమించబడ్డారు.** ఇదివరకు ఉన్న శ్రీ పి.కె. పురువార్ గారికి పదవి పొడగింపు జరగలేదు. ఇప్పటి ఉత్తర్వుల ప్రకారము ఈ సి.ఎం.డి. గారు తేది. 14-01-2025 వరకు పదవీలో వుంటారు. ఆ తరువాత వారినే కంటిన్యూ చేస్తారా? లేదా? వేరే వారిని ఎవరినైనా నియమిస్తారా తరువాత తెలుస్తుంది. కానీ వీరు టెక్నికల్ ఫీల్డ్‌లో చాలా ఆరితేరిన వారు. మరియు బి.ఎస్.ఎన్.ఎల్.లో డి.జి.ఎం. హోదా నుండి పనిచేసారు. ప్రస్తుతము డి.ఒ.టి.లో యున్నారు. వారు రాగానే మాట్లాడుతూ బి.ఎస్.ఎన్.ఎల్.లో 4 జి. అనుసంధాన్ని త్వరిత గతిన పూర్తి చేస్తానని బి.ఎస్.ఎన్.ఎల్. యొక్క మార్కెట్ షేర్ 25% కి తేవడానికి అందరం కృషి చేయాలని కోరారు. ఇదే విషయాన్ని కేంద్ర నాయకులందరికి కూడా తెలియజేశారు. ముఖ్యంగా 3వ పి.ఆర్.సి. /వేజ్ రివిజన్ పరిష్కరించడానికి కృషి చేస్తానని చెప్పుతూ కొంత కాలం వేట్ చేయండి అని అన్నారు. కానీ ఇప్పటికే ఇద్దరు సి.ఎం.డి.లు మారినారు. కనుక పరిస్థితి ఎలా వుంటుందో చెప్పడం కొంత కష్టం. నాన్ ఎగ్జిక్యూటీవ్ యూనియన్ నాయకులు విడిగా సి.ఎం.డి. గారిని కలిసి వేజ్ రివిజన్ రాని కారణంగా చాలా మంది క్రింది స్థాయి ఉద్యోగులు స్టాగ్నేషన్‌తో కొట్టుమిట్టాడుతున్నారని మరియు 2018 నుండి వేజ్ రివిజన్‌పై చేసిన ప్రయత్నాలను కులంకషంగా వివరించారు. ఆ తరువాత వారు స్పందిస్తూ వేజ్ కమిటి చైర్మన్‌తో మాట్లాడిన తరువాత పరిస్థితి గూర్చి తెలియజేస్తామన్నారు.

ఈ పరిస్థితులలో తేది. 13-08-2024న కేంద్రంలో వున్న అన్ని యూనియన్ల / అసోసియేషన్ల నాయకులు ఏ.ఐ.జి.ఇ.టి.ఒ.ఎ. ఆఫీసులో కా॥ సి.సింగ్ జనరల్ సెక్రెటరీ, ఎన్.ఎఫ్.టి.ఇ. గారి అధ్యక్షతన సమావేశం జరిపి సుదీర్ఘంగా చర్చలు జరిపినారు. వేజ్ రివిజన్ / పి.ఆర్.సి.లు పరిష్కరించబడని కారణంగా అందరిలో నిరాషా /నిస్పృహ తారా స్థాయికి చేరిందని గుర్తించారు. కావున దీనిని పరిష్కరించుటకు అందరము కలిసి కట్టుగా ప్రయత్నాలు ముమ్మరం చేయాలని నిర్ణయించి, ముందుగా అందరి సంతకాలతో కొత్త సి.ఎం.డి. గారికి మెమోరాండం ఇచ్చి వారి ద్వారా డి.ఒ.టి. తద్వారా మంత్రి గారిని కూడా కలవాలని నిర్ణయించారు. మెమోరాండంలో రెండు విషయాలు మాత్రమే పొందు పర్చాలని నిర్ణయించారు. (1) బి.ఎస్.ఎన్.ఎల్.లో పనిచేస్తున్న ఎగ్జిక్యూటీల పి.ఆర్.సి.పై **స్కేలు, ఫిట్‌మెంట్ నిర్ణయం బి.ఎస్.ఎన్.ఎల్. బోర్డ్ అప్రూవల్‌తో డి.ఒ.టి.కి పంపించడం జరిగింది. కానీ దానిపై ఎలాంటి చలనం లేదు. కావున అది పరిష్కరించాలి. (2) తేది. 27-07-2018న అప్పటి కేంద్ర మంత్రి గారైన సి.మోనోజ్ సిన్హా గారు వేజ్ రివిజన్‌పై చర్చలు ప్రారంభించడానికి వేజ్ రివిజన్ కమిటీని నియమించాలని సి.ఎం.డి. గారికి తెలియజేశారు. దాని ఆదారంగా చర్చలు జరిగినవి. స్కేల్ / ఫిట్‌మెంట్ పై నిర్ణయం కూడా జరిగింది. కానీ దురదృష్ట వశాత్తు డాట్ అడ్డుపడడం వలన సమస్య మళ్ళీ మొదటికి వచ్చింది. పోరాటాల ఫలితంగా తిరిగి మూడు దఫాలుగా చర్చలు జరిగినవి. కానీ ఫిట్‌మెంట్ వద్ద ప్రతిష్ఠంబన వచ్చి ఆగిపోయినది. కావున చర్చలు పూర్తి చేసి ప్రపోజల్‌ను డి.ఒ.టి.కి పంపించడానికి మేనేజ్‌మెంట్ పై వత్తిడి పెంచాలని నిర్ణయించారు.** ఇప్పుడు దీనిని పరిష్కరించుకోక పోతే చాలా ఇబ్బందులు వస్తాయి. ఎందుకంటే 2027 దగ్గరలో వున్నది. కావున అంతా మంచి జరుగుతుదని ఆశిద్దాం. నిరాషా, నిస్పృహలకు గురి కానద్దు.

ఇది పరిష్కారం అయిన తరువాత పెండింగులో వున్న సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని ముఖ్యంగా మిగిలి వున్న సమస్యలపై నిర్లక్ష్యం చేయకూడదని కూడా నిర్ణయించారు. (రెండవ పి.ఆర్.సి.లో పరిష్కారం కాని సమస్యలు, పెన్షన్ కంట్రి బ్యూషన పెంపు మొదలగునవి). ఇవే కాకుండా పెన్షన్ రివిజన్ పై కూడా శ్రద్ధవహించాలని నిర్ణయించారు. ఈ సమావేశానికి 13 సంఘాల కేంద్ర నాయకులు హాజరైనారు.

2) బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ, ఓరియంటల్ ఇన్సూరెన్స్ వారితో ఒప్పందంలో ఉన్నది. దాన్ని రెన్యువల్ చేయడానికి మూడు సమావేశాలు జరిగినవి. కానీ యూనియన్ నాయకులు ఓరియంటల్ వారు నిర్దేశించిన ప్రిమియం ఎక్కువగా వుండుటచే దాన్ని తిరస్కరించినారు. అయినా బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ వారితో ఒప్పందము కుదుర్చుకొని ఉద్యోగుల నుండి ఆప్షన్లు అడిగినారు. ప్రిమియంలు ఎక్కువగా నుండుటచే దేశం మొత్తంలో 1560 మంది మాత్రమే ఆప్షన్ ఇచ్చారు. కానీ ఓరియంటల్ వారికి 5000 మంది సభ్యులుగా వుండాలన్నారు. అది రాని కారణంగా తేది. 20-07-2024 రోజున బి.సి.ఎస్.ఎన్.ఎల్.తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని విరమించుకోవడం జరిగింది.

దాని తర్వాత స్నేహ, ఎ.ఐ.జి.ఇ.టి.ఒ.ఎ., ఎస్.ఎఫ్.టి.ఇ., ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు నేషనల్ ఇన్సూరెన్స్ వారితో చర్చలు జరిపినారు. దానిలో ప్రిమియం తక్కువగా వున్నదని ఆప్షన్లు అడిగినారు. దాని వివరాలు రావలసి ఉన్నది.

3) జూలై 2024 నుండి పెరిగిన 1% ఐ.డి.ఎ.పై ఆర్డర్లు తేది. 25-07-2024న వచ్చినవి. ఇప్పటి లెక్కల ప్రకారము అక్టోబర్‌లో రావలసిన ఐ.డి.ఎ. లో కొంత పెరుగుదల వుంటుందని సూచనా ప్రాయంగా తెలిసినది.

4) మన రాష్ట్ర అధ్యక్షులు కా॥ శ్రీమతి బి. సునిత గారు 77 రోజులు తన స్వంత పనిపై అమెరికాలో యున్నారు. వారు తేది. 12-08-2024న డ్యూటీలో జాయిన్ అయినారు.

5) టి.టి. జె.టి.ఒ., జె.ఇ, పి.ఎ. టు పి.ఎస్. ల ఆన్‌లైన్ పరీక్ష తేది. 08-09-2024న జరుగునని కార్పోరేట్ ఆఫీసు తెలియజేసింది.

6) దేశంలో నాన్ ఎగ్జిక్యూటీవ్ క్యాడర్ల సిబ్బంది వి.ఆర్.ఎస్. తర్వాత చాలా తగ్గింది. కానీ పని భారం పెరిగింది. బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ సిబ్బందిని ఇంకా కుదించాలని ఆలోచనలో వున్నదని తెలిసింది. దీని విషయంలో మన నాయకులు పి.జి.ఎం. (రీ స్ట్రక్చరింగ్) తో మాట్లాడినారు. ముఖ్యంగా మేనేజ్‌మెంట్ వారి లెక్కల ప్రకారం బి.ఎస్.ఎన్.ఎల్.లో ల్యాండ్ లైన్ కనెక్షనులు చాలా తగ్గడంతో స్టాఫ్ జస్టిఫికేషన్ పెరగడం కష్టమని తెలియజేస్తున్నారు. కానీ మన నాయకులు ఈ విషయంపై మేనేజ్‌మెంట్‌తో సుదీర్ఘమైన చర్చలు జరిపినారు. మరియు మన వారు ఇలా తెలియజేసారు. ప్రస్తుతం ఎఫ్.టి.హెచ్. కనెక్షన్లు చాలా పెరుగుతున్నాయని, మరియు టెక్నాలజీ అభివృద్ధి చెందడం వలన ఎన్నో నూతన ప్రాజెక్టులు బి.ఎస్.ఎన్.ఎల్.లో వచ్చినవని, వాటిని సద్వినియోగం చేయడానికి చాలా సిబ్బంది అవసరమని తెలియజేశారు. ఎందుకంటే ప్రస్తుతం సి.ఎస్.సి.లో పనిచేస్తున్న వారిపై పని భారము ఎక్కువగా వుందని తెలియజేశారు.

కావున వాస్తవ పరిస్థితులను పరిగణలోనికి తీసుకొని సిబ్బందిని పెంచడానికి చర్యలు అవసరమని కరాకండీగా చెప్పడం జరిగింది. దానికి మేనేజ్ మెంట్ కొంత స్పదించింది. కావున కొంత కాలం వేచి చూడాల్సిన అవసరం వున్నది.

7) దేశంలో కొన్ని జిల్లాలలో అధికారులు ఇష్టాను సారంగా బదిలీలు చేస్తున్నారు. "ఇమ్యూనిటీ ఫ్రం ట్రాన్స్‌ఫర్" ఫెసిలిటీని మరిచి బదిలీలు చేస్తున్నారు. కొన్ని ప్రదేశాలలో కక్షసాధింపు బదిలీలు కూడా జరుగుచున్నవి. దీనిపై మన నాయకులు డైరెక్టర (హెచ్.ఆర్), పి.జి.ఎం. (ఎస్.ఆర్)లతో మాట్లాడగా వీటిపై సవివరంగా ఆర్డర్లు ఇస్తానని చెప్పారు.

8) పాన, ఆధార్ లింక్ కావలసినవి ఇంకా కొన్ని మన సర్కిల్‌లో వున్నాయి. వాటి వివరాలు జిల్లా కార్యదర్శులకు పంపించగలము. పరిష్కరించుటకు చర్యలు గైకొనాలని విజ్ఞప్తి.

భవదీయుడు

(ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి

ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి - లాంగ్ లీవ్ బి.ఎస్.ఎన్.ఎల్.